మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి..

**- ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా అమలు చేసి ఎన్నికల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మండల స్థాయి యంసీసీ అమలు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన, మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి సమాచారం కోసం ప్రజలు సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. సి-విజిల్ ఫిర్యాదులను 100 నిముషాల్లో పరిష్కరించాలన్నారు. ఎక్కడైన మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో ఫ్లయింగ్ సా ్క్వడ్‌లను అప్రమత్తం చేయాలన్నారు. ప్రతి విభాగానికి వేర్వురుగా రికార్డులను నిర్వహించాలన్నారు. ఆయా బృందాల్లో శాసన సభ నియోజకవర్గాల వారిగా విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫ్లయింగ్ సా ్క్వడ్ అధికారులు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు కానుకల పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కలెక్టరేట్‌లో 1950 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఈ సమావేశంలో యంసీసీ నోడల్ అధికారి ఊష, నోడల్ అధికారి నర్సింగ్‌రావు, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాద విస్తృత స్థాయి సమావేశాన్ని

# విజయవంతం చేద్దాం:ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వెల్దండ, అక్టోబర్17 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాద విస్తృత స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని ఎవీఆర్ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేశామని, కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కోరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రోజు రోజుకు రాష్ట్రంలో ప్రజాధారణ పెరుగుతుందని, సీఎం కేసీఆర్ 3వ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ ఫలాలు చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మెనిఫోస్టు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉందని, ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ పార్టీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ జన్‌ధన్ ఖాతా ద్వారా ప్రతి ఒక్కరు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన మాటలు ఎక్కడ పోయాయని, రాష్ట్రానికి మొండి చేయి చూపించిన పార్టీ బీజేపీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఆధరణ కోల్పోయిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. సమావేశంలో నాయకులు భాస్కర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, రామకృష్ణ, అంజయ్య, శ్రీనునాయక్, బాలేమియా, నిరంజన్, జంగిలి యాదగిరి, దేవేందర్, శ్రీనుతోపాటు తదితరులు ఉన్నారు.

# కౌంటింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ప్రతిపాదనలు పంపాలి..

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జి రవి నాయక్ : వీసీలో అధికారులతో సమీక్ష**



విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, అక్టోబర్17, ప్రభాతవార్త:**ఈనెల 18లోగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలను పంపించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. మంగళవారం ఆయన రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని స్థాయిలలో ఎన్నికల విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించాలని, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారుచేసి ఈనెల 18లోగా పంపించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమయ్యే వాహనాలతో పాటు, ఆయా బృందాలకు అవసరమయ్యే వాహనాలను దృష్టిలో పెట్టుకుని వాహనాల ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారిగా కమ్యూనికేషన్ ప్రణాళికతో పాటు, జిల్లా ఎన్నికల ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఫారం 12 డి ముద్రణకై ప్రింటింగ్ ప్రెస్ ల గుర్తింపు, అంగన్వాడీ ద్వారా ఓటర్లకు ఫారం12 డిని పంపించాలని, వీటిని నిర్ధారణ చేసేందుకు సిడిపిఓ లను సూపర్వైజర్ అధికారులుగా నియమించాలని ఆదేశించారు. సువిధ ఇతర యాప్ లను యాక్టివేట్ చేయాలని, పిఓలు ఏపీఓల రాండమైజేషన్‌కు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా నియమించిన వివిధ తనిఖీ బృందాలు సీజర్ పై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, అవగహన కార్యక్రమాలను పెంపొందింపజేయాలని, జిల్లా విద్యాశాఖ అధికారి స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు. మహబూబ్‌నగర్ రిటర్న్ అధికారి, ఆర్‌డిఓ అనిల్ కుమార్, జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, నోడల్ అధికారులు, ఏఈఆర్వోలు ఈవీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఎస్‌పితో మాట్లాడుతున్న కలెక్టర్ కోయ హర్ష

**నారాయణ పేట ప్రతినిధి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల దృశ్య అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని 24/7 నేను విఘా ఉంచాలని ఎస్పి యోగేష్ గౌతం ఐపీఎస్‌ తో కలిసి జలలాల్ పూర్ చెక్ పోస్ట్ ను పరిశీలించిన సమయంలో అన్నారు. సెంట్రీ రిజిస్టర్‌లో ప్రతి ఒక్కటీ నమోదు చేయాలని ఎస్.పి. చెక్ పోస్ట్ సిబ్బందిని ఆదేశించినారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం, భద్రతను ఏర్పటు చేసి కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అలాగే బస్సు లలో కూడా తనిఖీ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీ బృందాలను ఏర్పాటు చేయనైనదని అంతరాష్ట్ర అంతర్ జిల్లాలో తనిఖీలు చేపట్టాలన్నారు, బోర్డర్ చెక్పోస్టుల దగ్గర సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. షిఫ్టింగ్ వైస్ గా మారుతున్న సిబ్బంది వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అంతరాష్ట్ర సరిహద్దులో ఏడు చెక్పోస్టులను అంతర్ జిల్లా సరిహద్దుల్లో రెండు చెక్ పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని తనిఖీ సమయంలో పట్టుబడిన డబ్బులు గ్రీవెన్స్ కమిటీ ముందు ఉంచి సరైన ఆధారాలు చూపిన వారికి డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆధారాలు చూపని ఎడల సీజ్ చేసి సంబంధిత అధికారులకు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇతర రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలు కాకుండా పొరుగు జిల్లాల నుంచి వచ్చే వాహనాలను తనిఖీలు చేయాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీదత్త బీఈడీ కళాశాలలో ఎన్నికల సమయంలో ఈవిఎమ్ పంపిణీ, కౌంటింగ్ కొరకు ఏర్పాటుచేసిన కళాశాల పరిశీలించి బారికేడ్లను, పోలీస్ భద్రత ఏర్పాటుచేయాలని రాజకీయ ప్రతినిధులకు, అధికా రులకు, ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక బరికేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి మరమ్మత్తు ఉంటే త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, అశోక్ కుమార్, డిఎస్పీ సత్యనారాయణ, తహసీల్దార్, ఏఓ, నరసింహ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగదు, లిక్కర్ సీజ్

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**ఎన్నికలకోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై జయప్రసాద్, పోలీసు సిబ్బంది బోమ్మన్ పాడు గ్రామానికి చెందిన ఎమ్ భారత్ కుమార్ అనే వ్యక్తి ఇంట్లో దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం నిల్వ ఉంచినందున పట్టుకొని విచారించి వాటి విలువ 5000 రూపాయలు ఉంటుందని వాటిని సీజ్ చేయడం జరిగింది అని ఎస్ఐ తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్లయింగ్ స్కార్డ్ టీమ్ పోలీసులు లింగంపల్లి గ్రామంలో జి. నర్సింగమ్మకు చెందిన ఇంట్లో దాడులు నిర్వహించిన అక్రమంగా నిల్వ ఉంచిన లిక్కర్ ను పట్టుకోవడం జరిగింది. వాటి విలువ 51,500/ ఉంది అని వాటిని సీజ్ చేయడం జరిగింది అని ఎస్ఐ తెలిపారు. దామరదిద్ద కాన్కుర్తి చెక్ పోస్ వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు, పోలీసులు ఒక లక్ష రూపాయలను సీజ్ చేయడం జరిగింది అని గ్రీవియన్స్ కమిటీ ముందు ఆజరుపరచడం జరుగుతుందని తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీల్లో 4,611 /విలువ గల లిక్కర్ ను సీజ్ చేయడం జరిగింది అని ఎస్ఐ సురేష్ తెలిపారు. కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో 15724/ రూపాయల విలువ గల లిక్కర్ సీజ్ చేయడం జరిగింది అని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 14280 విలువ గల లిక్కర్ సీజ్ చేయడం జరిగింది అని ఎస్సై రమేష్ తెలిపారు. మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు 75 వేల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ మల్లేష్ తెలిపారు.

# నేడు జడ్చర్లకు బీఆర్ఎస్ అధినేత..!

- ప్రజా ఆశీర్వాద సభకు హాజరుకానున్న కేసీఆర్
- ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల సభ
- సమరశంఖం పూరించనున్న బీఆర్ఎస్ రథసారథి
- ఏర్పాట్లు పరిశీలించిన ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్
- వేలాదిగా తరలిరండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జడ్చర్లలో నిర్వహించే తొలి భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా తరలించేందుకు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భారీ ఎత్తున్న సన్నాహాలు చేశారు. ఉమ్మడి జిల్లాలో కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. జడ్చర్లలోని కల్వకుర్తి రోడ్డులో 100పడకల దవాఖానకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సభా ఏర్పాట్లను పూర్తి చేశారు. తొలి ఎన్నికల సభ కావడంతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకున్నారు.

**ఏర్పాట్లు పరిశీలన..**

జడ్చర్లలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఉదయం పరిశీలించారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేదికతోపాటు గ్యాలరీల్లో పలు మార్పులను సూచించారు. సీఎం సభకు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభా స్థలం సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించారు. భద్రతా చర్యలతోపాటు ఇతర ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. మంత్రి, ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, నాయకులు, నాగిరెడ్డి, పిట్టల మురళి, శ్రీశైలం యాదవ్, పాలాది రామ్మోహన్, కౌన్సిలర్లు నందకిషోర్‌గౌడ్, కోట్ల ప్రశాంత్‌రెడ్డి, దేశవాళి సతీశ్ ఉన్నారు.

**విజయవంతం చేయండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

జడ్చర్లలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వేలాదిగా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలిరావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సభకు సుమారు లక్ష మందిని తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సభను సజావుగా సాగేలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు, జడ్చర్ల నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ గెలుపొంది సర్కారునూ గెలిపించుకునేలా అన్ని శక్తులు వద్దుతున్నట్లు తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రతి మండలం, ప్రతి వార్డు, ప్రతి పల్లె ప్రతి గడపనుంచి కదలాలని పిలుపునిచ్చారు. ఈ యేడాది లక్ష మెజార్టీ తప్పక సాధిస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.







ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా హేమ సముద్రం..

**365 రోజులు చెరువులు పాలమూరు నీటితో కళకళలాడేలా చేస్తాం**
**మత్స్యకారులందరికీ ఐడి కార్డులు ఇస్తాం**
**ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేయడమే కాకుండా...అన్ని చెరువులను నింపి మత్స్యకారులకు అండగా నిలుస్తామని రాష్ట్ర ఎక్సైజ, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురవస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గ్రామాల్లో అన్ని కులవృత్తులు తిరిగి పూర్వ వైభవం సంతరించుకునేలా చేయడమే తమ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన హన్వడ మండలం ఇబ్రహీంబాద్ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కే వెంకట్ రాములు, కార్యదర్శి పాలమూరి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య సహా సభ్యులు కే బారాజు, జంగంపల్లి చిన్న రామయ్య కావలి అంజలమ్మ, కావలి మాసమ్మ, కే పుల్లయ్య తదితరులు మంగళవారం నాడు మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలువగా వారిని ఆయన అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. హన్వడ మండలంలో పెద్ద చెరువు అయిన హేమ సముద్రంను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారుస్తామని.. తద్వారా 365 రోజులు కృష్ణ నీటితో కళకళలాడేలా చేసి మత్స్యకారులు, ఇతర కులవృత్తుల వారందరికీ అండగా ఉంటామని అన్నారు. మత్స్యకారులకు ఐడీ కార్డులను అందిస్తామని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. ఇప్పటికే సాధ్యమైనంత మేర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని భవిష్యత్తులో ఊహించని విధంగా ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ వన్నాడ అంజన్న, మాజీ అధ్యక్షుడు యాదయ్య, బాలిరెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కరెంట్ కోసం రోడ్డెక్కిన రైతన్నలు..

**సమస్య పరిష్కరించాలని చందాపూర్, మల్లాయిపల్లి గ్రామాల రైతులు రోడ్డు పై ధర్నా**
**రైతుల సమస్య పట్ల స్పందించిన మాజీ మంత్రి. చిన్నారెడ్డి**



కరెంటు కోసం రోడ్డు పై ధర్నా చేస్తున్న చందా పూర్, మల్లాయిపల్లి గ్రామాల రైతన్నలు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రైతులు సాగు చేసిన వరి పంట చివరి దశలో ఉన్నప్పటికి..గత 15 రోజుల నుంచి సరిగ్గా కరెంట్ రాకపోవడం లేదని చందా పూర్, మల్లాయిపల్లి గ్రామాల రైతన్నలు మంగళవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో రోడ్డు పై ధర్నా చేపట్టారు..దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గత 15 రోజుల నుంచి కరెంటు సరఫరా కాక చేతికొచ్చే దశలో ఉన్న వరి పంటలు ఎండి పోతున్నాయని..ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తానని చెప్పి..3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్య పట్ల స్పందించిన మాజి మంత్రి. చిన్నారెడ్డి కరెంట్ సమస్య వల్ల చందాపూర్, మల్లాయిపల్లి గ్రామాల్లో చేతికొచ్చే దశలో ఉన్న వరి పంటలు ఎండుతున్నాయని రైతన్నలు రోడ్డు పై ధర్నా చేసిన విషయం తెలుసుకున్న మాజి మంత్రి. చిన్నా రెడ్డి వెంటనే స్పందించారు. వనపర్తి సబ్ స్టేషన్ ఎస్సీని ని కలిసి సమస్యపై వినతిపత్రం అందజేశారు. చుట్టూ ప్రక్కట గ్రామాల్లో కరెంట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ అంతరాయం కలిగిస్తే సహించే ప్రసక్తే లేదని చిన్నా రెడ్డి హెచ్చరించారు. చిన్నారెడ్డివెంట కాంగ్రెస్ పార్టీ జిలల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, చందా పూర్ ఉప సర్పంచ్, చంద్ర శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వాతాలు, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, సీనియర్ నాయకులు పాండు రావు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబ్ స్టేషన్ ఎస్సీని కలిసిన మాజీ మంత్రి. చిన్నా రెడ్డి

# కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి... పాలమూరు-రంగారెడ్డి శంకుస్థాపనలకే...

- కల్వకుర్తి నియోజకవర్గాన్ని మోసం చేసిన బీఆర్ఎస్ అధిష్టానం
- తలకొండపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం...
- సీడబ్ల్యూసీ నేత, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్17 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆర్ తర్వితగతిన పూర్తి చేసి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును శంకుస్థాపనలకే పరిమితం చేశారని ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ మెంబర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవకి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వంశీచంద్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్తర తెలంగాణపై ఉన్న ప్రేమ దక్షిణ తెలంగాణపై లేదని, కాళేశ్వరం ప్రాజెక్టును కేవలం 3 సంవత్సరాల్లో పూర్తి చేసి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కాగితాలకే పరిమిత చేశారని వారు దుయ్యబట్టారు. తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నారని, ఎన్ని మోసాలు చేసిన సీఎం కేసీఆర్‌ను గద్దె దింపేందుకు కార్యకర్తలంతా కలి సికట్టుగా పనిచేసి నారాయణరెడ్డిని గెలిపించుకోవాలని వంశీచంద్‌రెడ్డి సూచించారు. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, గతంలో 2018 కంటే ముందు ఉన్న అభివృద్ధి పనులే ఉన్నాయని, ప్రతి గ్రామంలో..

- మిగతా2లో..



సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

# ప్రచారంలో భాగంగా డోలు వాయిస్తున్న యెన్నం

**పెద్ద ఎత్తున బిజెపి, బిఆర్ఎస్, నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ టౌన్ 23.26.46. వార్డుల నుండి పెద్ద ఎత్తున బిజెపి, బిఆర్ఎస్, నుండి కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్. వినోద్ కుమార్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బెక్కరి అనిత రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున మహబూబ్‌నగర్ టౌన్ నుండి 23.26.46. వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఈ మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, ఈసారి ప్రజలకు 6. గ్యారంటీలు డీసెంబర్ 9.న అధికారికంగా అందరికీ లబ్ది చేకూరుతుయాని వివిధ వార్డుల నుండి నాయకులు అందుకే కాంగ్రెస్ పార్టీనీ చూసి ఆకర్షిస్తున్నారని కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటే నెరవేరుస్తుందని ప్రజలకు అర్థమైందని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు, జిల్లా మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా డోలు వాయిస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి

## ప్రభుత్వ కొలువులను సాధించిన యువకులు..

**ఘనంగా సన్మానించిన శ్రీకృష్ణ యాధవ సంఘం**



**వనపర్తి క్రైం,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** తెలంగాణా ప్రభుత్వం వెలువడించిన కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాలలో పెబ్బేరు మండలంలో యువకులు ప్రభుత్వ కొలువులను సా ధించారు.కానిస్టేబుల్ కొలువులను సాధించిన అంజనేయులు, సుప్రజ్యో త్స్న, సురేష్,ఉమామహేష్ లతో పా టు వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ కొ లువు సాధించిన కారుపాకుల వెంకటే ష్‌లను మంగళవారం శ్రీ కృష్ణ యా దవ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆకాక్షించారు.భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తూ మీ కుటుంబాలకు మన యాధవ కమ్యూనిటీకి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,12 వ వార్డ్ కౌన్సిలర్ సుమతీ ఎల్లయ్య,కేతన్ కుమార్ (డి.ఇ.) ఉపాధ్యాయులు దుర్గప్రసాద్,మోహన్ కుమార్,శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు తొండ వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి నాగరాజు,రామకృష్ణ,మేకల ఎల్లయ్య,బి.సి.వెంకటేష్,బాలరాం, రాజశేఖర్,మహేష్, రమేష్,జి.వి.రాఘవేంద్ర,కుర్వ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య పూజలందుకుంటున్న అమ్మవారు...

**- భక్తులకు అన్నదానం... ప్రత్యేక పూజలు**



**వంగూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వం గూరు మండల కేంద్రంలో శ్రీ గెల్వలాం బ మాత ఆలయ ఆవరణలో గెల్వలాంబ మాత యూత్ ఆధ్వర్యంలో ప్రతి ష్ఠించిన దుర్గమాత మంగళవారం అన్నపూర్ణ దేవీ గా భక్తులకు దర్శనమిచ్చింది. అన్న పూ ర్ణ దేవీకి ఎంపీటీసీ రమేష్ దంపతులు, ఉప సర్పంచ్ నర్మద జనార్ధన్‌లు ప్రత్యే క పూజలు నిర్వహించి ఏర్పాటు చేశారు. కార్యక్రమాలకు మం డల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో అందరు సుఖసంతోషాలతో మెలుగాలన్నారు. దేవీ అనుగ్రహంతో ఏ పని మొదలు పెట్టిన విజయవంతంగా పూర్తి చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, గఫూర్, ఖయ్యూ మ్, నిర్వాహకులు సుమన్, మహేష్, రాఘవేందర్, అజయ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ రావడం ఖాయం..

**- భారీ మెజార్టీతో ఎమ్మెల్యే ఆలా గెలుపు ఖాయం**

**- ఎమ్మెల్యే సతీమణి ఆలా మంజుల**



**మూసాపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మూసాపేట మండల పరిధిలోని కనకాపూర్, స్ఫూర్తి తం డాల్లో ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆలా మంజుల మంగళవా రం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి ఆ లా మంజుల మాట్లాడుతూ మూడో సారి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయమని తెలి పారు. దేవరకద్ర నియోజకవర్గంలో గతంలో కంటే అధిక మెజార్టీతో ఎ మ్మెల్యే ఆలా వెంకటేశ్వర్‌రెడ్డి గెలు స్తారని తెలిపారు. 70 ఏళ్ల రాష్ట్రా న్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, 70ఏళ్లలో జరగని అభివృద్ధిని 9 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని తెలిపారు. గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రచారం రాలేదని, బీఆర్ఎస్ పార్టీ గెలుపు సంబురంలో ఉందని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక కుటుంబం బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలుస్తుందన్నారు.ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే వెంకటేశ్వర్‌రెడ్డిని గతంలో ఇచ్చిన మెజార్టీ కంటే ఈసారి డబుల్ మెజార్టీ ఇచ్చి గెలి పించాలని తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మెనిఫెస్టో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధిచేకూరే విధంగా మెనిఫెస్టో ఉందని తెలిపారు. ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ప్రచారంకి గ్రామాల్లో రావడంతో ప్రతి గ్రామంలో అంగరంగా వైభవంగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజల కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఆలా వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మూ సాపేట మండలం నుంచి అత్యధిక మెజార్టీని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి కొండయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మినరసింహయాదవ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో బీజేపీ పార్టీ

## అధికారంలోకి రావడం ఖాయం..

**-పేట నియోజకవర్గ ఇన్‌చార్జి రతంగు పాండురెడ్డి**



**కోయిలకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని నారాయణపేట ని యోజకవర్గ ఇన్‌చార్జి రతంగు పాం డురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగ ళవారం మండల కేంద్రమైన కోయి లకొండలో బీజేపీ భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ సమావే శానికి మండల బీజేపీ అధ్యక్షులు మ ధుసూదన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రతంగు పాండు రంగారెడ్డి మాట్లాడుతూ కొంత మం ది నేతలు బీజేపీ పార్టీని గడ్డి పరకతో పోల్చడం సరైన పద్దతి కాదన్నారు. దేశంలో మోడీ నాయకత్వంలో అవినీతి లేకుండా స్వచ్ఛమైన పాలనను అందించడం జరుగుతుం దన్నారు.మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు అప్పుల రాష్ట్రంగా తయారైందని ఆయన మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఉచిత విద్య, ఉచిత వైద్యం ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, జిల్లా బీజేపీ అధ్యక్షులు పడుకుల శ్రీనివాసులు, న్యాయవాది రాష్ట్ర నాయకులు కేశవ్‌యాదవ్, నాయ కులు వెంకట్రామిరెడ్డి,మల్లు రంగారెడ్డి, పారుపల్లి రాములుగౌడ్, గోవిందునాయక్, శ్రీహరి, శ్రీధర్, వేణుగోపాల్, శ్రీకాంత్, చరణ్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## కారెక్కిన ఊరుకొండపేట బీజేపీ మాజీ ఉపసర్పంచ్

**- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 17, ప్రభాతవార్త :** జడ్చర్ల మండలం ఊరుకొండపేట గ్రామానికి చెందిన బీజేపీ మాజీ ఉపసర్పర్ పోలె యాదయ్య సహా 30మంది కిపైగా బీజేపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎండీ జహంగీర్‌తో సహా 10మంది నాయ కులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా జడ్చర్ల పట్టణం లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో 40మందికి పైగా సభ్యులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బుధవారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ప్రతి పల్లె నుంచి వేలాదిగా తరలిరావాలని కోరారు. ప్రతి నాయకుడు కార్యకర్త గ్రామ స్థాయిలో నుంచి ప్రజలను తరలించాలని కోరారు. అదేవిధంగా నవాబుపేట మండలం లోకిరేవు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ సహా 20మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నాం...

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**- సోషల్ మీడియాపై పటిష్ట నిఘా....**

**- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**



కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న ఎస్పీ

**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నాగర్‌క ర్నూలు జిల్లా నూతన ఎస్పీగా ఈ నెల 16న బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తొలిసారిగా మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు అధికారులు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై వీరిద్దరు చర్చించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లోని 793 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సమర్ధవంతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వర్తించేలా చూడాలని, నూతన ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌ను కలెక్టర్ ఉదయ్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల యంత్రాంగానికి శిక్షణతో పాటు మొదటి విడత తనిఖీలు పూర్తి చేసి ఈవీఎంలను సంసిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందిగా అమలు చేయడంతో పాటు గతం కన్న ఈ సారి పోలింగ్ శాతం ఎక్కువ నమోదయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గాల వారిగా రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయిండ్ సా క్వడ్, స్టాటిక్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్, వీడియో ఫ్లయింగ్ స్క్వాడ్స్, నోడల్ అధికారులు, రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు ఏర్పాటు చేయడంతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సిబ్బందికి మొదటి విడత శిక్షణ పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలకు పాల్పడవద్దని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని, రాజకీయ సమావేశాలు, ఆలయాలు, మస్జీదులు, చర్చిలు, ప్రార్ధన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని పేర్కొన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు , బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై ప్రజాపాతినిథ్యం చట్టం 1951 సెక్షన్ 123, ఐపీసీ సెక్షన్ 171 ప్రకారం అభ్యర్థులపై 6 సంవత్సరాలు నిషేధం ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీల నిర్వహణ కోసం సువిధ యాప్ ద్వారా ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, 24 గంటల్లోగా దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల ద్వారా తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు.

## దళితులకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి..



అమరచింతలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**అమరచింత,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** దళితులకు ప్రభుత్వ రంగంలో ఇస్తున్న రిజర్వేషన్లతో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పిం చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అమరచింత మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల గేటు దగ్గర తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో సం తకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్,కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడు తూ,దేశంలో దళితుల పై దాడులు,హత్యలు,అత్యాచారాలు జరుగు తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ ఆట్రాసిట్ కేసులు నమో దు చేయడం లేదని వారు అన్నారు.ఇప్పటికైనా దళితులపై దాడి చేసి న వారి పై ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితులకు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులు రాయితీలు ఇవ్వాలని దళిత విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.దేశంలో దళితుల సమస్యలను పరిష్కరించాలని కోటి సంతకాలు సేకరణ చేసి డిసెంబర్ 4న ఢిల్లీలో రాష్ట్రపతికి సమర్పిస్తామని ఈ కార్యక్రమానికి దళితులు భారీగా పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చన్న,అరుణ్ కుమార్,సతీష్,రవికుమార్,ప్రకాశం,తిరుమల శ్రీను,నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవీ అలంకరణలో వాసవీమాత...



అన్నపూర్ణ దేవీగా వాసవీమాత



శివ పార్వతుల కళ్యాణోత్సవంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దే వాలయ ఆవరణలో నిర్వహి స్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవా ల్లో భాగంగా 3వ రోజు వాసవీ మాత భక్తులకు అన్నపూర్ణ దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మరియు శ్రీనివాస సిండికేట్ ఆ ధ్వర్యంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో గోపూజ, విశేష పూజ అభిషేకాలు, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించి సామూహిక పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ మా ట్లాడుతూ గత 3 రోజులుగా ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందుతు న్నాయని వివరించారు. ప్రతినిత్యం ప్రత్యేక భజన కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2వ రోజు సాయంత్రం నిర్వహించిన శివపార్వతల కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో కమనీయంగా నిర్వహించినట్లు తెలిపారు. స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారిచే మహిషాసుర మర్ధిని నృత్య రూపకం మరియు కూచిపూడి నృత్యం భక్తులకు అలరించినట్లు తెలిపారు. అనంతరం అవోపా ప్రతిభ అవార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు శ్రీనివాస సిండికేట్, వాసవి జర్నలిస్ట్, సిండికేట్ మరియు మహిళా సిండికేట్ సభ్యులు, ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దుర్గామాత..



**చిన్న చింతకుంట,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** మండలంలో దేవి న వరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభ వంగా కొనసాగుతు న్నాయి. మండల కేంద్రంలోని శివా లయం,గంగా మాత ఆలయంలో శరన్న వరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహి స్తు న్నారు, శ్రీ శివాల యంలో ప్రతి రోజు కుంకుమార్చన పూ జలతో పాటు భక్తుల కు అన్నదానం చేస్తు న్నారు.శ్రీ కోట్ల మైసమ్మ,కర్రెమ్మ శక్తిమాతలు ప్రతిరోజు వివిధ రూపాలలో భక్తులకు దర్శన మిస్తున్నారు.మంగళవారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.మండలంలో లాల్ కోట,బండర్ పల్లి,కురుమూర్తి తదితర గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి...

## పాలమూరు-రంగారెడ్డి శంకుస్థాపనలకే...

మొదటి పేజీ తరువాయి భాగం..



రూ.50లక్షలతో సీసీ రోడ్లు మంజూరు చేయించినట్లు ఆయన తెలి పారు. అధిష్టానం నుంచి ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు తే వడం లేదని, 5 సంవత్సరాల పనులు కాలయాపనకే సరిపోయిం దని కసిరెడ్డి విమర్శించారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గతం లో 50 కిలో మీటర్ల వరకు తాను వేగవంతంగా పనులు పూర్తి చేయించానని, మిగిలిపోయిన అరకిలో మీటర్ పనులు ఇప్పటి వరకు పూర్తి చేయడం లేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ ప్రభు త్వం అన్ని వర్గాల ప్రజలను మోసానికి గురి చేసిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో గెలిపించుకోవాలని ఆయన సూ చించారు.అదేవిధంగా పలుపార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో నాగర్‌కర్నూల్‌జిల్లా జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,పీసీసీసభ్యులు శ్రీనివాస్‌గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్‌రెడ్డి,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు యాటనర్సింహ్మా,బికే.నాయక్,మోహన్‌రెడ్డి,భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, రమేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ 31 వార్డ్ కౌన్సిలర్ రాధా కృష్ణ బిజెపిలో చేరిక



**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 17,ప్రభాత వార్త :** కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వనపర్తి పట్టణ 31 వార్డ్ కౌన్సిలర్ రాధా కృష్ణ మంగళవారం భార తీయ జనతా పార్టీ కార్యాలయంలో వనపర్తి బీజేవైఎం జిల్లా అధ్య క్షులు అనుజ్ఞా రెడ్డి నాయకత్వంలో బీజేపీ కండువా కప్పుకున్నా రు.ఈ సందర్భంగా జాతీయ వాద సిద్ధాంతాలు కలిగిన రాధాకృష్ణ తన చేతి మీదనే కమలం పువ్వు పచ్చబొట్టు వేసుకొని,భాతర ప్రధా ని నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి చేరిక కావడం జరిగిందని, వనపర్తి నియోజకవర్గంలో కాషాయి జెండా ఎగర వేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా అమ్మవారు



**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని చెన్నకేశ వ ఆలయం దగ్గర అమ్మవారు అన్నపూ ర్ణాదేవిగా కొలువుదీ రా రు.ఉదయం ఆలయ కమిటీ సభ్యులతో అ మ్మవారికి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. అ మ్మవారి విగ్రహానికి పంచామృతో అభిషేకం మొదలగు పూజలతో అమ్మవారికి.మహి ళలతో కుం కుమ భీషేకం నిర్వహించా రు. అనంతరం అన్నపూర్ణా దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు.అధిక సంఖ్యలో భక్తులుఅమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవ ఆలయ కమిటీ సభ్యులు పూజారి రంగాచార్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు...



**వంగూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తనిఖీలు ము మ్మరంగా కొనసాగుతున్నాయి. మంగళవారం వంగూరు మంల పరిధిలోని శ్రీశైలం ఎక్స్ రోడ్డు దగ్గర ఎస్ఐ కుమారుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో రూ.10లక్షలను సీజ్ చేసిన ట్లు తెలిపారు. రూ.10లక్షలకు దస్తావేజు లేకపోవడం వల్ల పూర్తి ఆధారాలు తీసుకొని రావాలని సూచించారు. రూ.50వేలకు పైగా డబ్బులు ఉంటే వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలు పోలీసు లకు సూచించాలని, లేనిచో ఆ డబ్బులను సీజ్ చేస్తామని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు



**వంగూరు,అక్టోబర్17 ప్రభాతవార్త:**వంగూరు మండలం కోనాపూ ర్ గ్రామంలో అజాద్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ష్ఠించిన దుర్గమాత మంగళవారం అన్నపూర్ణదేవీగా భక్తులకు దర్శ నిచ్చారు. అన్నపూర్ణ దేవీకి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మ న్ మందా రాజేందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో అజాద్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ముందు జాగ్రత్తతో ప్రమాదాలను నివారించవచ్చు...



**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** ముందు జాగ్రత్త, అ ప్రమత్తతో ప్రమాదాలను నివారించవచ్చునని సివిల్ జడ్జీ ఏ.శ్రీ దేవి తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ప్రమాదాలను ఏ విధంగా నివారించాలనే నిర్వ హించిన అవగాహన కార్యక్రమానికి సివిల్ జడ్జీ ఏ.శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడు తూ డ్రైవర్లు అప్రమత్తతో వ్యవహరించడం వల్లే ప్రమాదాలు నివా రించవచ్చునన్నారు. వివిధ రకాల చట్టాలపై అవగాహన కల్పించా రు. కల్వకుర్తి డిపోలో 32 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమా దాలు జరగకుండా పనిచేస్తున్న అరుణ్‌కుమార్‌ను ఉత్తమ ఉద్యో గిగా ఎంపిక చేసి సన్మానించి జ్ఞాపికను అందించారు. కార్యక్ర మంలో ఎన్‌వీఏ అధికారి రాంబాబు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## వార్త దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన..



**వీపనగండ్ల,అక్టోబర్ 18,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేం ద్రంలో ప్రమాదకరంగా మారిన మాన్ హెూల్స్ వార్త దినప త్రికలో.సోమవారం ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించి మంగళవారం మాన్ హెూల్స్ పైన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు మూతలు బిగించడం జరిగింది.ఈ సంద ర్భంగా అంబేద్కరద్ నగర్ కాలనీలోని ఆరో వార్డు ప్రజలు వార్త దిపపత్రిక ను,ఎంపీడీవో కథలప్ప,గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్,అధికారులను అభినందించారు.



మాన్ హెూల్స్ పైన మూతలు బిగిస్తున్న కార్మికులు

# కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు


అన్నపూర్ణదేవిగా వాసవీమాత

## భక్తుల ఇలవేల్పుగా కొలువుదీరిన అన్నపూర్ణ దేవీగా వాసవీమాత

**కల్వకుర్తి, అక్టోబర్17, ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రోత్స వాలను కల్వకుర్తిలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మూడో రోజు కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అమ్మ వారిని అన్నపూర్ణ దేవీగా అలంకరింపజేసి ప్రత్యేకంగా పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ వాసవీమాత అనుగ్ర హానికి ప్రతి ఒక్కరు పాత్రులు కావాలని ఆయన పేర్కొన్నారు. అచల లోక పావనిగా వాసవీమాత భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదించునని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, సరస్వతిదేవీకి పరివార దేవతలకు అఖండ దీపారాధన, దంపతులచేత ప్రత్యేక కుంకు మార్చన కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులచే వేద పారాయణము మరియు బాలభోగము, శ్రీ గీతా ప్రచార సమితి కల్వకుర్తి వారిచే శ్రీమత్ భగవద్గీత రెండు అధ్యాయములు, విష్ణు సహస్రనామము, లలిత సహస్ర నామములు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గీత ప్రచార సమితి కల్వకుర్తి బృందం ఆధ్వర్యంలో భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణాలు చేపట్టారు. ప్రదోష పూజలు, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణల కార్యక్రమాలను భక్తులకు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దేవతలందరికి హారతి, మహానైవేద్య ముల సమర్పణ, ప్రసాద వితరణ కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వాసవీక్లబ్ ఆధ్వ ర్యంలో వెల్‌బేబీ షో నిర్వహించి ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతు లను ప్రధానం చేశారు. కార్యక్ర మంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శికలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగ దీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారులు శ్రీను, కోటేశ్వర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శిఆంజనేయులు, కోశాధికారి అశోక్, మిల్లర్లు సభ్యులు మండల, పట్టణ అర్యవైశ్యసంఘం, అవోపా మరియు ఆర్య వైశ్య, యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవీక్లబ్ మరియు వాసవి వనితాక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


వెల్‌బేబిషోలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం


కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## అన్నపూర్ణ దేవీ అలంకరణలో అమ్మవారు


అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్17 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవారపేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నవ రాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం అన్నపూర్ణ దేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి వద్ద మండల కేంద్రానికి చెందిన బికుమాండ్ల శ్రీనివాస్ దంపతులు పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఉత్సవాల్లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బీజేపీ నాయకులు చిందం కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షులు యెన్నం విజయేందర్‌రెడ్డి, జూలూరి బాలస్వామిలు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు జూలూరి సైదులు ఆధ్వర్యంలో అమ్మవారికి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి అనిల్, వజ్రలింగం, అల్లంపల్లి కృష్ణ, పూరి రమేష్, పూరిశివ, జంగయ్యసాగర్, కృష్ణారెడ్డి, తిరుపతినాయక్ ఉన్నారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకలు

**- వాసవీమాత అలయంలో ధనలక్ష్మీ అవతారంలో దుర్గామాత దర్శనం**


వాసవిమాత అలయంలో లక్ష్మీదేవి అలంకణలో దుర్గామాత అమ్మవారు


దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలో గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు

**దేవరకద్ర, అక్టోబరు17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో దేవిశరన్నవరాత్రి వేడుకలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర, లక్ష్మీపల్లి కనకదుర్గా మాత, కౌకుంట్లలోని ఆలయాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంక రణలలో భక్తకోటికి దర్శనమిస్తున్నారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయరీతిలో పూజలుచేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

**దేవరకద్ర వాసవిమాత అలయంలో:** దేవరకద్రలో వాసవిమాత అలయం లో దేవిశరన్నవరాత్రి వేడుకలలో భాగంగా దుర్గామాత అమ్మవారు మంగళ వారం లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా కలశపూజ కార్యక్రమంతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ దేవాలయంలో కూడ ప్రతి రోజు అమ్మవారు వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దేవస్థానం పూజారి హరిశంకర్‌శర్మ అధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, గుద్దేటి మంజుల రాణి, హరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలోని పోచమ్మగుడి వద్ద ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు ఈ వివిధ అలంకరణలో దర్శనమిస్తున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి సర్వాంగసుందరంగా అలంకరించారు.

**లక్ష్మీపల్లిలో అలంకరణలో:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీ కనకదుర్గా దేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకల సందర్భంగా దుర్గామాత అమ్మవారు గాయత్రి దేవిఅలంకరణలో దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి, పుష్పలత దంపతులతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్లలో దుర్గామాతఅమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠం సురేశ్‌స్వామి అమ్మవారికి పలు పూజలు నిర్వహించారు. అలాగే కుంకుమార్చన పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, అనిత దంపతుల అద్వర్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గడప గడపకు ఆరు గ్యారెంటీలు

**నవాబుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నవాబుపేట మండలం లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ చేసిన ఆరు గ్యారెంటీలను గడప గడపకు తిరిగి కాంగ్రెస్ సీనియర్ నేత జనంపల్లి దూశ్వంత్‌రెడ్డి, కొల్లూరు ఎంపీటీసీ తులసీరామ్‌నాయక్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దూశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ ఉంటుందని, కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్ద నర్సింహ్ములు, నవాజ్‌రెడ్డి, హమీద్, బంక్ వెంకటయ్య, నర్సింహ్ములు, వెంకట్, రాజు, గోపాల్‌యాదవ్, రాజు, బెస్త సూరి నాయకులు తదితరులు ఉన్నారు.


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దూశ్వంత్‌రెడ్డి

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**-కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్17 ప్రభాతవార్త:** పార్టీలకతీతంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యేతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. తిమ్మాజిపేట సీపీఐ పార్టీ మండల అధ్యక్షులు ఖాజా తన అనుచర వర్గంతో, నాగర్‌కర్నూల్ మండలంలోని గున్యగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలకు చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు రామ్‌కుమార్, మాసం, శివకుమార్, రవి, భాను, ప్రసాద్, సలాంపాషా, రాజశేఖర్‌లతో పాటు మరికొందరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే మా గ్రామంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.


మర్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల, మున్సిపల్, మండల పరిషత్ చైర్మన్లు**

**భూత్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** మంగళవారం భూత్పూర్ పట్టణంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక శివాలయం వద్ద ఏర్పాటు చేసిన నిలువెత్తు బతుకమ్మలు చూడముచ్చటగొల్పాయి. ఈ సంబరాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల మంజుల ముఖ్యఅతిథిగా హాజరై మహిళలు, ఆడ పడుచులు, బాలికలతో బతుకమ్మ ఆడారు. ఎమ్మెల్యే సతీమణి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు వస్తుందని తెలిసి భూత్పూర్ పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో మహిళలు, ఆడపడుచులు, బాలికలు, స్థానిక నాయకులు తరలివచ్చారు. బతుకమ్మ ఆటపాటలు, డీజె సౌండ్లతో భూత్పూర్ పట్టణం పండుగ వాతావరణం నెలకొంది. శివాలయం నుంచి పట్టణ శివారులో ఉన్న శ్రీమునిరంగస్వామి ఆలయం వరకు మహిళలు, ఆడపడుచులు, బాలికలు స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల భారీ ఊరేగింపు, బతుకమ్మల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్య క్షుడు మనెమోని సత్యనారాయణ, సింగిల్ చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలుతో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి నరేష్‌గౌడ్. మేకల సత్యనారాయణ, మాజీ ఎంపిపి రాచూరి చంద్రమౌళి, బోరింగ్ నర్సింహులు, సత్తూర్ అశోక్‌గౌడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్‌సురేష్‌గౌడ్, గడ్డం రాము లు, గడ్డం యాదయ్య, మూస బాలస్వామి, మండి ఆటో వెంకటయ్య, గడ్డం డీలర్ నర్సింహ్మ, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, బజార్ పరుశురాం, గడ్డం భీమస్వామి, గడ్డం మునుస్వామి, దొబ్బలి శ్రీశైలం, మాల విఠల్‌దాస్ వెంకటేష్, వడ్ల బ్రహ్మ య్య, రాము రాథోడ్, మూస రామకృష్ణ, బీక్యానాయక్‌తో పాటు వేలాది మంది మహిళలు పాల్గొన్నారు. భూత్పూర్ జాతీయ రహదారి-44 కూడలి బతుకమ్మ ఆటపాటలతో సందడి సందడిగా మారింది. తొలుత బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకునేందుకు విచ్చేసినఆల మంజులనుపూల బొకేతో చైర్మన్లు సత్తూర్ బస్వరాజ్ గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డి, మనెమోని సత్యనారాయణ, మురళిధర్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డితో స్థానిక నేతలు స్వాగతం పలికారు.


ఆల మంజులకు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న చైర్మన్లు బస్వరాజ్ గౌడ్, కదిరే శేఖర్‌రెడ్డి, ఇతర నాయకులు

# ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**భూత్పూర్, అక్టోబర్17, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని అమిస్తాపూర్ 5, 6వ వార్డులకు చెందిన దాదాపు 50మంది బీజేపి, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో బడుగు, బలహీన వర్గాల కోసం ఉద్దేశించినవని పార్టీలో చేరిన కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు ఎన్నికల ముందే గుర్తుకొస్తాయా అని ఎమ్మెల్యే ఆల ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టిన కర్నాటకలో గ్యారంటీ పథకాలు నీరుగారాయని ఎద్దేవా చేశారు. తమ అధినేత కేసీఆర్ మాట ఇచ్చారంటే ఖచ్చితంగా అమలు చేస్తారని పేర్కొన్నారు. అందరూ కలిసి కట్టుగా పాటు పడుతూ బీఆర్ఎస్ విజయానికి దోహదం చేయాలని సూచించారు. ఆసరా ఫించన్లు రు.2వేల నుంచి రు.5వేల వరకు పెంచారని, కేసీఆర్ బీమా పథకంతో నిరుపేదలకు రు.5లక్షలు ఇస్తున్నట్లు మ్యానిఫెస్టోలో సీఎం కేసీఆర్ పేర్కొన్నట్లు తెలిపారు. సీఎంగా కేసీఆర్ రాష్ట్రంలో పరిపాలన ఉన్నంత వరకు రైతు బీమా, రైతు బంధు, ఆసరా పించన్లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూస బాలస్వామి, మూస సాయిలు, రామకృష్ణ, అజీజ్, జాకీర్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న అమిస్తాపూర్ ఇతర పార్టీల కార్యకర్తలు

# ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

**-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు పకడ్బందిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ సభ్యులతో సమీక్షా నిర్వహించారు. ఎన్నికల నియ మావళి అమలులోకి వచ్చిన తరుణంలో జిల్లాలో ఎక్కడ చట్ట విరుద్ధమైన చిప్ లీక్కర్, మాదక ద్రవ్యాలు, అనుమ తులు లేని వాహనాలు అక్రమంగా డబ్బుల రవాణా వంటివి జరగడానికి వీలు లేదన్నారు. వీటిని ఎక్కడి కక్కడ అరికట్టడానికి పోలీస్, ఎక్సైజ్, కమర్షియల్, రవాణా, అటవీ శాఖల సిబ్బందితో సమీకృత చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు, ఒకటి అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్లక్ష్యానికి ఏ మాత్రం తావులేకుండా జిల్లాలో జరుగుతున్న రవాణాపై ప్రత్యేక దేగకనున పెట్టాలని ఆదేశించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా, కమర్షియల్ ట్యాక్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ముకుమ్మడిగా సోదాలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఏ చెక్‌పోస్టులో ఎవరు పనిచేస్తున్నారు, ఎన్ని సీజ్ చేశారు, సీజ్ చేసిన వివరాలు ఎప్పటికప్పుడు తనకు, కంట్రోల్ రూంకు పంపించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చాలా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీల్లో చాకచక్యంతో పాటు పారదర్శకత ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, యం.సి.సి. నోడల్ అధికారి ఊషా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దిన్, జిల్లా రవాణా అధికారి ఎర్రిస్వామి, కమర్షియల్ ట్యాక్స్ అధికారి తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ

**- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**


పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** కార్యకర్తలతోనే పార్టీలకు మనుగడ ఉంటుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలానికి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉత్తీర్ణత శాతం పెంచాలి


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి జి. వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నోడల్ అధికారి వెంకటరమణ, ఇంటర్ బోర్డు మెంబర్ ప్రభువర్ధన్‌రెడ్డిలు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించాలని, ప్రతి ఒక్కరు ఏకాగ్రతతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, అధ్యాపకులు విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రవీణ, తిరుపతయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## పశువైద్య శిబిరం విజయవంతం


రైతులకు పశువుల మందులు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతమైనట్లు పశువైద్యులు శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు నివారణ, ముద్దు చర్మ వ్యాధి, గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స మందులు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, రియాజుద్దిన్, వెంకన్న, గోపాల్ మిత్ర సూపర్‌వైజర్ లక్ష్మయ్య, బాలు, సాయిబాబా, మొగులయ్యతో పాటు రైతులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, అక్టోబరు 17, ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం రైతులు 26 కింటాళ్ల హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ధాన్యానికి అత్యధికంగా రూ. 2296 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు

## జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు


సిద్దాయపల్లిలో జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ఇతర పార్టీ కార్యకర్తలు

**భూత్పూర్, అక్టోబర్17, ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సిద్దాయపల్లికి చెందిన పలువురు అధికార పార్టీ బీఆర్ఎస్ కార్యకర్తలు డీసీసీ అధ్యక్షుడు జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి జీఎంఆర్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హులందరికి డబుల్ బెడ్ ఇళ్లు ఇస్తామని, సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి రు. 5లక్షలు ఇస్తామని చెప్పారు. అమిస్తాపూర్ పరిధిలోని సిద్దాయపల్లి వద్ద నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్లు వాస్తవానికి అర్హులకందలేదని ఆరోపించారు. మహలక్ష్మి పథకం కింద 200యూనిట్ల వరకు ఇంటికి ఉచిత విద్యుత్తు సరఫరా ఇస్తున్నట్లు జీఎంఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్, కెంద్యాల నరేందర్, పవన్, శివరాములు, పాషా, రవి, శ్రీశైలం, తులసీరాం, వెంకటయ్య, మన్నాన్, బాలస్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** తెల్కపల్లి మండలం పుల్జాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలతో గడప గడపకు తీసుకెళ్లారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా విష్కరణ చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేద వాడికి 6 గ్యారెంటీలు అందుతాయని, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణిరెడ్డి, తెల్కపల్లి జెడ్పీటీసీ సుమిత్ర, నాగర్‌కర్నూల్ వైస్ ఎంపీపీ నిర్మల, పెంట్యగౌడ్, బుచ్చిరెడ్డి, రమణరావు, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





చాప్ట(బి)లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

## బిఆర్ఎస్‌కు మరోసారి అవకాశం కల్పించాలి : ఎమ్మెల్యే

**కంగ్టి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. తడ్కల్ మండలంలోని చాప్ట(బి) తండా, భీమ్రా తండాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. చాప్ట(బి) తండాల్లోని భవాని మాత సేవలాల్ మహారాజ్ ఆలయంలో భవానిమాత మాలాధారణ స్వాములతోకలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తండాలలో నిర్వహిచిన సమావేశంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మెనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల సంక్షేమాన్ని కాంకిస్తూ మెనిఫెస్టోను సిఎం కెసిఆర్ రూపొందించారన్నారు. కార్యక్రమాల్లో బిఆర్ఎస్ యువనాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షుడు సంగీతవెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్కె గంగారాం, సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, నాయకులు నందుపాటిల్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు పవన్ పాటిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## గడి మైసమ్మ ఆలయంలో చింత ప్రభాకర్ పూజలు



గడిమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న చింత ప్రభాకర్

**సదాశివపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ తరఫున సంగారెడ్డి శాసనసభ నుంచి పోటీచేసేందుకు సిఎం కెసిఆర్ నుంచి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింత ప్రభాకర్‌కు భి ఫాం అందుకుని పట్టణంలోని 14వ వార్డులోని గడి మైసమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు మరోసారి అవకాశం కల్పించేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన మెనిపెస్టో పేదల సంక్షేమానికి ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ పి రేణుక శివకుమార్, కో-ఆప్షన్ సభ్యులు కోదూరి అంజయ్య పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు మద్దతుగా బ్రాహ్మణుల ఏకగ్రీవ తీర్మానం



ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న బ్రాహ్మణులు

**గజ్వేల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** బ్రాహ్మణులు సిఎం కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ మంగళవారం ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేశారన్నారు. అలాగే ధూప దీప నైవేద్యం కింద వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ మరోసారి గజ్వేల్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుస్తారని, తమ సంపూర్ణ మద్దతు సిఎం కెసిఆర్‌కే ఉంటుందన్నారు. అనంతరం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి కెసిఆర్ కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో బ్రాహ్మణ పరిషత్ కోసం సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం ప్రతాప్ రెడ్డిని బ్రాహ్మణులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో నాచారం మాజీ చైర్మన్ హరిపంతులు, బండారు ఫణీందర్‌రావు పాల్గొన్నారు.

## ఆగంరెడ్డి, చంద్రమ్మల యాదిలో కబడ్డీ క్రీడలు



పైతరలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

**కొల్చారం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని పైతర గ్రామంలో తాత, తాతమ్మ ఆగంరెడ్డి, చంద్రమ్మల యాదిలో వారి జ్ఞాపకార్థం రవితేజ రెడ్డి కబడ్డి సీజన్-2 టైర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. క్రీడా పోటీల్లో తలపడేందుకు వచ్చిన క్రీడాకారులను రవితేజరెడ్డి పరిచయం చేసుకుని ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ నెల 17న ప్రారంభమైన పోటీలు ఈ నెల 20వ తేదీవరకు కొనసాగుతాయని రవితేజరెడ్డి తెలిపారు. కబడ్డీ టోర్నమెంట్‌లో 6 జట్లు తలపడుతున్నాయన్నారు. టోర్నీ విజేత జట్టుకు రూ. 10వేల నగదుతోపాటు కప్పు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 5 వేలు అందించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ క్రీడాకాలరు క్రీడాస్ఫూర్తితో పోటీలో తలపడాలన్నారు. క్రీడలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. గ్రామంలో కబడ్డీ పోటీలు ప్రారంభం కావడంతో గ్రామంలో అహ్లాదకర వాతావరణం కానవచ్చింది.

## బిఫాం అందుకున్న మాణిక్‌రావు



సిఎం, ఎంపిల నుంచి బిఫాం అందుకుంటున్న మాణిక్‌రావు

**జహీరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసేందుకు అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు సిఎం కెసిఆర్, ఎంపి బిబి పాటిల్ చేతుల మీదుగా బిఫాం అందుకున్నారు. సిఎం చేతుల మీదుగా పార్టీ భి పాం అందుకున్న మాణిక్ రావుకు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి మండలంలో బిఆర్ఎస్ ప్రచారం షురూ

**జహీరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

మండలంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రాచారాన్ని ఈ నెల 18వ తారీఖున ప్రారంభించనున్నట్లు బిఆర్‌వెస్ పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని బూచనెల్లి, తుముకుంట, బూర్దిపాడ్, సత్వార్, చిరాగ్‌పల్లి, కాశీంపూర్ గ్రామాల్లో ప్రచారం చేయనున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, నియోజకవర్గ ఇంచార్జి బ్రేవరేస్ మాజీ కార్పోరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ నేతలు పాల్గొంటారన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టేక్మాల్, అక్టోబరు 17, ప్రభాతవార్త:**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని హామీలిస్తే మాట తప్పక నెరవేరుస్తామని మడమ తిప్పమని మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని కాద్లూర్, సాలోజిపల్లి, తంప్లూర్, శేరిపల్లి, అచ్చన్నపల్లి, ఎల్లాస్‌పూర్, రంగన్నపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు హామీల గ్యారంటీలను ప్రకటించిందని అవి తప్పక అమలు పరుస్తుందన్నారు. బిఆర్ఎస్‌పార్టీ కల్లబొల్లి మాటలకు మారోసారి మోసపోవద్దన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించడం లేదని దామోదర్ దృష్టికి తీసుకొచ్చారు. కాద్లూర్‌లో ఒంటరి మహిళ మాట్లాడుతూ జావేదాబేగం భర్త వదిలేసి 26 ఏళ్ల గడుస్తుందని తమకు పింఛన్ విషయంలో నాయకులు, అధికారులు, పట్టించుకోలేదని సభలో కన్నీరు పెట్టింది. ఎవరూ అధైర్యపడవద్దని నేనున్నానంటూ సభలో ధైర్యానిచ్చారు. ఈ ప్రభుత్వం చేసింది ఏమి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన రోడ్లు, ఇచ్చిన ఇళ్లు మాత్రమే కనపడుతున్నాయన్నారు. అధికార పార్టీ మాయమాటలకు ఎవరూ మోసపోద్దన్నారు.



పార్టీలో చేరిన కార్యకర్తలతో దామోదర్ రాజనర్సింహా

ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, మల్లారెడ్డి, సత్యనారాయణ, మన్‌కిషన్, మజర్, సంగమేశ్వర్, సాగర్, కిశోర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్..
### కాంగ్రెస్ పార్టీలో 300 మంది చేరిక

మండల పరిధిలోని కాద్లూర్, ఎలకుర్తి, శేరిపల్లి, తంప్లూర్, గ్రామంలో అధికార పార్టీ గ్రామ వార్డు మెంబర్లు, కార్యకర్తలు గట్టి షాకిచ్చారు. అధికార పార్టీలో ఉన్న కార్యకర్తలు మాజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. 300 వందలకు పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అధికార అగడాలు భరించక, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. దామోదర్ నర్సింహ మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ భయపడద్దొని అందరికి నేనున్నా అని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు.



మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

## ఐక్యతతో ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

### హమాలీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** హమాలీ కార్మికులు ఐక్యతతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పందిల్ల గ్రామంలో స్వయంకృషి హమాలీ కార్మిక సంఘం ఏర్పాటు చేసిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కార్మికులు మాత్రం ఎంత కష్టపడ్డా వారి ఆదాయం పెరగడం లేదన్నారు. దీంతో కుటుంబ పోషణ, ఆరోగ్యం విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అవర్ల రాజయ్య, సమ్మయ్య, రాజు, రమేష్, సంపత్, చంద్రం, బిక్షపతి, మహేందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేతకిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడి పూజలు

**ఝరాసంగం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి వారి ఆలయాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం పార్టీ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకటేశంకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఆలయానికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు వెంకటేశంను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, కేతకి ఆలయ కమిటి ధర్మకర్తలు మల్లికార్జున్, సంగన్న ముదిరాజ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్లు, ల్యాబ్ యాజమాన్యంపై డిఎంహెచ్‌వో నజర్...!?

### ప్రైవేట్ ఆసుపత్రి, ల్యాబ్‌లపై ఆరా...

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** మంగళవారం 'వార్త'లో వైద్యోనారాయణోహరి శీర్షికతో ప్రచురితమైన కథనంపై సిద్దిపేట జిల్లా ఆరోగ్య శాఖ అధికారితో స్థానిక సామాజిక ఆరోగ్య అధికారి దృష్టి సారించినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. విషయాన్ని బయటకు పొక్కకుండా ఉండేందుకు పట్టణంలోని విజయలక్ష్మి హాస్పిటల్ ల్యాప్రోస్కోపి, సంతాన సాఫల్య కేంద్రంతో పాటు ఆదిత్య డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి గతంలో ఈ ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగులతో పాటు డయాగ్నోస్టిక్స్ సెంటర్లలో తప్పుడు రిపోర్టులు పొందిన కొందరి వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈవిషయంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి, డయాగ్నోస్టిక్స్ డాక్టర్ల పట్టాలను రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోతు భాస్కర్‌నాయక్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై భాస్కర్ సైతం డిఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు.

## వాహనాలను పరిశీలించిన జిల్లా మేనేజర్



వాహనాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్

**పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 102, 1స8 వాహనాలను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, జిల్లా సూపర్ వైజర్ మహేష్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. 108 వాహనంలో ఉన్న మెడిసన్స్‌లను అంబులెన్‌లో ఉన్న పరికరాలను పరిశీలించారు. 102 వాహనాన్ని గర్భం దాల్చిన ప్రతి గర్భిణీ స్త్రీని ఆసుపత్రికి తరలించడం, ప్రసవానంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చడం జరుగుతుందన్నారు. తల్లి, బిడ్డను సురక్షితంగా ఇంటికి చేర్చేలా బాధ్యత తీసుకుంటామన్నారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన శ్రీవిద్యాసరస్వతీ అమ్మవారు

**వర్గల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**

శ్రీవిద్యాసరస్వతి క్షేత్రంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో పండితులు అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీహోమం, ప్రత్యేక అలంకరణ, వివిధ పూజాది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**కొల్చారం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** చెడు వ్యసనాలకు అలవాటుపడటంతోపాటు చిన్ని చిన్న దొంగతనాలను పాల్పడుతూ పనిపాట లేక తిరిగాడుతున్న యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కొల్చారంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చింతల నరేష్ (32) కొడపాక గ్రామానికి చెందిన స్వన్నతో 5 సంవత్సరాల క్రితం వివాహం జరుగగా వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తెలు ఉన్నారన్నారు. నరేష్ ఎలాంటి పనులు చేయకుండా తాగుడుకు బానిసై చిన్న చిన్న దొంగ తనాలు చేస్తూ వస్తున్నాడన్నారు. 4నెలల క్రితం మృతుడి భార్య దొంగ తనాలు మానుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చు కోవాలని భార్య సూచిస్తూ తల్లిగారింటికి వెళ్లిపోయిందన్నారు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.



పత్తి పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అధిక సాంద్రత పత్తి సాగులో క్షేత్ర ప్రదర్శన

**మర్కుక్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన రైతు అశోక్ వ్యవసాయ పొలంలో మంగళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దేశపత్తి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజా మాట్లాడుతూ అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేయడం వల్ల దిగుబడులు గణనీయంగా పెరుగుతాయన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కూలీల కొరత అధిగమించాలంటే విత్తనం విత్తినప్పటి నుండి పత్తి తీత వరకు యాంత్రీకరణ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పద్ధతిలో వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు, పూత త్వరగా వస్తాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారి చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎకరానికి 50 కేజీల యూరియా, 25 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు. సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వల్ల మొక్కలు బాగా పెరగడం, పంటకాలం పెరగడం, తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వల్ల ఆశించిన మేరకు రావడంలేదన్నారు. మొక్కల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల తొందరగా నేలను ఆవరించి కలుపు సమస్య తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, ప్రతాప్‌రెడ్డి, రాశి కంపెనీ ప్రతినిధి మనోజ్, గ్రోమోర్ ప్రతినిధి బలరాం, వ్యవసాయ విస్తరణాధికారి రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ భవానిమాతను దర్శించుకున్న చైర్మన్ సునీతాలక్ష్మారెడ్డి

**కొల్చారం, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని రంగంపేట యనగండ్ల గ్రామాలలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులు ప్రతిష్టించుకున్న దుర్గ భవాని అమ్మవార్లను రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితాలక్ష్మారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. మంగళవారం అమ్మవారిని అన్నపూర్ణ మాతగా అలంకరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. రంగంపేటలో గ్రామ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపును సునితా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. పోతురాజుల విన్యాసాల మధ్య శివసత్తుల నృత్యాలతో ఊరేగింపు గ్రామంలో మారుమ్రోగింది. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు మంజుల, ఎంపిపి ఉపాధ్యక్షులు అల్లు మల్లారెడ్డి, మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు బండి సుజాత రమేష్, మాదవి వీరారెడ్డి, మాజీ ఎంపిపి రజిని, మాజీ జడ్పీటిసి పాశం శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నరగామ అధ్యక్షులు మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, యువజన విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, నాయకులు కోకని రాజు గౌడ్, ఇంద్రసేనారెడ్డి, వేమారెడ్డి, సాయిబాబా గౌడ్, శ్రీశైలం, రవీందరగౌడ్, దుర్గేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంతయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిన్పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాంతయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని కాంతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గోపాల్, మాజీ ఎంపిపి బాలాగౌడ్, బాబర్ పటేల్, లింగం, సాయిలు, జంగం రాములు, గంగారాం పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన అల్వాల యువకులు



బిజెపిలో చేరుతున్న యువకులు

**మిరుదొడ్డి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన యువకులు మంగళవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. శక్తి కేంద్ర ఇంచార్జి డాక్టర్ రవీందర్, గుర్రప్పగారి నిఖిల్, అనిల్ యాదవ్, బూత్ అధ్యక్షుల అధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి యువత బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వివిధ పార్టీల నుంచి బిజెపిలో చేరిన యువతకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు కాషాయపు కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దేవరాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురు చేరిక

**రాయపోల్, అక్టోబర్17 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని పెద్ద అరెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు కర్రోళ్ల దివ్య, గుళ్ల మహేశ్వరి, మాజీ ఉప సర్పంచ్ కాషాబోయిన నర్సింలు, మాజీ వార్డు మెంబర్ రామన్నగారి భాస్కర్, మాజీ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు తుప్పతి కనకయ్య లు బిజెపి పార్టీలో చేరారు. మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మంకిడి స్వామి, నాయకులు క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



బిజెపిలో చేరిన వారితో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## చంద్రగంటగా వనదుర్గా భవాని మాత

**పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం చంద్రగంటగా భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు వనదుర్గా భవాని మాతతో పాటు గోకుల్ షెడ్‌లో ఉత్సవ విగ్రహానికి ఉదయం గణపతి పూజ, అఖండ దీపారాధన పూజలుచేసి చంద్రగంట(అన్నపూర్ణదేవి)గా నీలం రంగులో దర్శనమిచ్చారు. వేకువ జామున వనదుర్గా భవాని మాతను చంద్రగంటగా అలంకరించి పూజలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.

**నేడు కుష్మాండ రూపంలో దుర్గమ్మ దర్శనం...**

శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం చవితిని పురస్కరించుకుని అమ్మవారిని కుష్మాండ(వనదుర్గ మాత) రూపంలో ఆకుపచ్చ రంగులో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ మోహన్‌రెడ్డిలు వెల్లడించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు భక్తులకు సూచించారు.

## దుర్గామాత ఆలయంలో అన్నదానం

### -ఆలయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పూజలు

**రామచంద్రాపురం, అక్టోబరు 17,ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో దుర్గామాత ఉత్సవాలను పురస్కరించుకుని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో బి పార్క్‌లో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహానికి ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపుడి గాంధీ, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత వన్నెవరం ఆదర్శ్‌రెడ్డి, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## జలీల్ కుటుంబాన్ని పరామర్శించిన నగేష్ శెట్కార్

**కంగ్టి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఉమ్మడి కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన జలీల్ కుటుంబ సభ్యులను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్ మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన జలీల్ కుమారుడు ఇటీవల గుండెపోటుతో కానరాని లోకాలకు చేరిపోయారు. విషయం తెలుసున్న నగేష్ శెట్కార్ గ్రామంలోని జలీల్ నివాసానికి చేరుకుని కుటుంబసభ్యలను పరామర్శించారు. కార్యక్రమంలో సిర్గాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీష్ పాటిల్, నాయకులు బ్రహ్మానందరెడ్డి, మారుతీరావు పాటిల్, సమీర్, సతీష్, గోపాల్ ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల మద్దతు కోరిన చింత ప్రభాకర్

**సదాశివపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మండలంలోని నిజాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చన్నగారి రామచంద్రరెడ్డిని మంగళవారం సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ పరామర్శించారు. రామచంద్రారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని రామచంద్రారెడ్డికి వినతి చేశారు. ఇదిలా ఉండగా టీజెఆర్ యువసేన నుంచి షకీల్ ఆహ్మద్‌తో పాటు 20 మంది యువకులు బిఆర్ఎస్‌లో చేరగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి కారెక్కించుకున్నారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, సంజీవరెడ్డి ఇళ్లకు వెళ్లి మద్దతు పలకాలని చింత ప్రభాకర్ కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు చింత ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మాధవరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ కరుణాకర్, సొసైటీ డైరెక్టర్ విఠల్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, వెల్టూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, కోల్కూర్ మాజీ సర్పంచ్ మాణిక్, మాజీ ఎంపిటిసి శివకుమార్, నాయకులు కుమ్మరి నరసింహులు, రాజశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**గజ్వేల్, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):** పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. పురోహితులు రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో మంగళవారం సంతోషిమాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. కాగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి దంపతులు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే టికెట్‌కు ఉదయ్ రాజు దరఖాస్తు



వైయస్సార్‌టిపి సంగారెడ్డి ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసుకుంటున్న ఉదయ్ రాజు

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శాసన సభ స్థానం నుంచి వైఎస్ఆర్ టిపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మంగళవారం దళిత విభాగం జిల్లా అధ్యక్షులు ఉదయ్ రాజు ధరఖాస్తు చేసుకున్నారు. హైద్రాబాద్‌లోని పార్టీ కార్యాలయలో ఉదయ్‌రాజు పార్టీ అధికార ప్రతినిధుల సమక్షంలో ధరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలోని 119 స్థానాల నుంచి పార్టీ తరఫున అభ్యర్థులు బరిలో ఉంటారని ఉదయ్‌రాజు పేర్కొన్నారు. సంగారెడ్డి స్థానం నుంచి తనకు శాసన సభ తలుపులు తట్టేలా ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని ఉదయ్ రాజు నియోజకవర్గ ప్రజలకు వినతి చేశారు. కార్యక్రమంలో పార్టీ కో-ఆర్డినేటర్, పటాన్‌చెరు నియోజకవర్గం, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

## అధికసాంద్రత పద్ధతిలో పత్తి సాగుతో అధిక లాభాలు

**జోగిపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంటను సాగు చేయటంవల్ల లాభాలు అధికమని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల కీటకశాస్త్ర నిపుణులు రజనీకాంత్ తెలిపారు. మంగళవారంనాడు మండల పరిధిలోని ఎర్రారం గ్రామంలో రైతు ప్రభాకర్‌రెడ్డి అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పంటను రైతులకు చూపించటంతోపాటు, ఈ పద్ధతిలో సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శాస్త్రవేత్త రజనీకాంత్ మాట్లాడుతూ ఈ విధానంలో సాగు వల్ల అధిక దిగుబడులు సాధించటంతోపాటుగా చీడపీడలను కూడా సమర్థవంతంగా తట్టుకుంటుందని తెలిపారు. అలాలే అంతర పంటగా కుసుమ, శనగ తదితర పంటలను వేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త కె.సరిత పత్తిపంటలో ఎరువుల యాజమాన్యం, హార్మోనుల వాడకంపై సూచనలు ఇచ్చారు. ఇందులో నూజువీడు కంపెనీ ప్రతినిధి పి.నర్సింహారెడ్డి, శివకుమార్, ఆర్.ఎం.శ్రీకాంత్‌రెడ్డి, ఏరువాక కేంద్రం ప్రొఫెసర్స్ జి.రాజశేఖర్, పి.శ్రీకాంత్, ఏడిఏ అరుణ, ఏఇఓ అనిత తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

## రిక్షా కాలనీలో వివాహిత అదృశ్యం

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన వివాహిత తాహేరాబేగం(60) దర్గాకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు సదాశివపేట పట్టణంలోని మహబూబ్ పాషా దర్గాకు వెళ్లి వస్తానని వెళ్లిన తాహేరాబేగం రాత్రికి ఇంటికి తిరిగిరాలేదన్నారు. తాహేరాబేగం తనయుడు సయ్యద్ ఖలీల్ తల్లి ఆచూకి కోసం దర్గా, మజీదు, అనాధ ఆశ్రమాల వద్ద గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమె ఆచూకి తెలిస్తే 08455-276333 లేదా 8712656718కు సమాచారం అందించాలని ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి సూచించారు.